ప్రజాశక్తి
బుధవారం 29 అక్టోబర్ 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

మొంథా అలజడి

● పెనుగాలులు, వర్షపు జల్లులు ● జన జీవనం అతలాకుతలం ● నిలిచిన విద్యుత్ సరఫరా ● అంధకారంలో మచిలీపట్నం ● నేలవాలిన పంటలు ● రైళ్లు, విమానాలు రద్దు ● దుర్గగుడి ఘాట్‌రోడ్డు మూసివేత ● సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రులు సుభాష్, కొల్లు, సత్యకుమార్, అధికారులు ● పునరావాస కేంద్రాలను పరిశీలించిన సిపిఎం బృందాలు ● ప్రజా సంఘాల ఆధ్వర్యాన పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ : కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలపై మొంథా తుపాను తీవ్ర ప్రభావం చూపింది. పెనుగాలులు, వర్షపు జల్లులతో జనజీవనం అతలాకుతలమైంది. తీవ్ర గాలుల ధాటికి వ్యవసాయ ఉద్యానవన పంటలు నేలవాలాయి. భారీ వక్షాలు రోడ్లకు అడ్డంగా కూలాయి. ఆయా ప్రాంతాల్లో రవాణా నిలిచిపోయింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ముందు జాగ్రత్తగా జాతీయ రహదారులపై భారీ వాహనాలను నిలిపివేశారు. దీంతో విజయవాడ - విశాఖపట్నం జాతీయ రహదారి నిర్మానుష్యంగా మారింది. అలాగే విజయవాడలో ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు పెద్దగా బయటకు రాలేదు. దీంతో బందరు రోడ్, ఏలూరు రోడ్, బీసెంట్ రోడ్‌లో ఖాళీగా దర్శనమిచ్చాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో మంగళవారం 26.4 మిమీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటున 1.3 మిమీ నమోదైంది. అత్యధికంగా జి.కొండూరు మండలంలో 3.4 మిమీ వర్షం కురిసింది. అలాగే కృష్ణాజిల్లాలో 152 మిమీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో సగటున 5.85 మిమీ నమోదైంది. అత్యధికంగా తోట్లవల్లూరు మండలంలో 16 మిమీ వర్షం కురిసింది. అత్యల్పంగా పామర్రు, ఉయ్యూరుల్లో 3.20 మిమీ నమోదైంది. సముద్ర తీరం వెంబడి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. తీర గ్రామాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. 100 మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకు వచ్చింది. మచిలీపట్నాన్ని కారుమబ్బులు కమ్మేశాయి. గాలుల ధాటికి తీర ప్రాంత ప్రజలు చిగురుటాకులా వణికిపోతున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మచిలీపట్నంలో 8వ నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.జిల్లాలో 265 పునరావాస శిబిరాలకు 10,693 మంది తరలించారు. బలమైన గాలులకు వివిధ దశల్లో ఉన్న వేలాది ఎకరాల్లోని వరి పొలాలు నేలవాలాయి. వరి, అరటి, బొప్పాయి తదితర పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుపాను ప్రభావంతో విజయవాడ డివిజన్లో డివిజన్ పరిధిలో 105 రైళ్లు రద్దయ్యాయి. ఐదు రైళ్లను దారి మళ్లించారు. 17 రైళ్లను పునరుద్ధరించారు. వీటిలో విజయవాడ, మచిలీపట్నం నుండి బయలుదేరే పలు రైళ్లు కూడా ఉన్నాయి. విజయవాడ డివిజన్‌లోని ప్రధాన రైల్వేస్టేషన్లలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. గన్నవరం విమానాశ్రయం నుండి పలు విమానాలను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఎయిర్ ఇండియాకు చెందిన 8 విమాన సర్వీసులు, ఇండిగో సంస్థకు చెందిన 15 విమాన సర్వీసులు రద్దయ్యాయి. విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్ ప్రయాణీకుల్లేక వెలవెలబోతోంది. నిత్యం వేలాది మంది ప్రయాణీకులతో కిటకిటలాడే పండిట్ నెహ్రు బస్‌స్టాండ్ నుండి జరిగే ప్రయాణాలపై తుపాను ప్రభావం పడింది. ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బుడమేరు పరిస్థితిపై డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్నారు. దుర్గగుడి ఘాట్ రోడ్డు మూసివేశారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ ఘాట్ రోడ్డు మూసివేయాలని ఇఒ ఆదేశించారు కనకదుర్గానగర్, లిఫ్ట్ మార్గం ద్వారా దుర్గమ్మను దర్శించుకోవాలని సూచించారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన సిపిఎం నేతలు

రెండు జిల్లాల్లోని పలు పునరావాస కేంద్రాలను సిపిఎం నేతలు పరిశీలించారు. విజయవాడలో సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, మచిలీపట్నంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు పునరావాస కేంద్రాలను పరిశీలించి బాధితులకు అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన పలుచోట్ల పునరావాస కేంద్రాలను ప్రారంభించారు.

కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెద్దారాయుడుతోటలో రోడ్డుపై పడిన భారీ వృక్షం



కృష్ణాజిల్లా మచిలీపట్నం బీచ్‌రోడ్డులో విద్యుత్ తీగలపై ఒరిగిన తాడిచెట్టు

అంధకారంలో మచిలీపట్నం

మొంథా తుపాన్ ప్రభావంతో ఈదురు గాలులు ప్రభావంతో మచిలీపట్నంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బైపాస్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కెవి విద్యుత్ లైన్‌పై ఫ్లెక్సీ పడటం, మంగినపూడి బీచ్ రోడ్డులో కూడా విద్యుత్ వైర్లపై తాటి చెట్టు పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఫలితంగా మచిలీపట్నం అంధకారం నెలకొంది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు కృషి చేస్తున్నారు. అలాగే గుడివాడ పట్టణంలోనూ అంధకారం నెలకొంది.

విజయవాడ మొగల్రాజపురంలో ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు

మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న మంత్రులు సుభాష్, కొల్లు రవీంద్ర

విజయవాడ పునరావాస కేంద్రంలో సాయం పంపిణీ చేస్తున్న మంత్రి సత్యకుమార్

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపి ఎస్‌వి.రాజశేఖరబాబు

అద్వీక చీటింగ్ కేసులో ప్రధాన నిందితుల అరెస్టు

రూ.100 కోట్ల చరాస్తులు స్వాధీనం

వార్త మెయిన్‌లో

పోక్సో కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి - కంకిపాడు : బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితునికి కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కష్ణా జిల్లా పెనమలూరు పోలీస్‌స్టేషన్లో పోక్సో యాక్ట్ కింద నమోదైన కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన సయ్యద్ కరీముల్లాపై నేరం రుజువు కావడంతో మంగళవారం విజయవాడ పోక్సో కోర్టు ప్రత్యేక జడ్జి వి. భవానీ ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. అలాగే మరో సెక్షన్ కింద మూడేళ్ల జైలు, మరో రూ.5 వేల జరిమానా ఏక కాలంలో అనుభవించే విధంగా జైలు శిక్ష విధించారు. జరిమానా కట్టకపోతే నెల జైలు శిక్ష అనుభవించేలా తీర్పు ఇచ్చారు. ఈకేసుకు సంబంధించి బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. 2018 అక్టోబర్ 9న కానూరు అశోక్‌నగర్లో ఓ ప్రైవేటు స్కూల్ రెండో తరగతి చదువుతున్న బాలిక తమ ఇంటి సమీపంలో సైకిల్ తొక్కుకుంటుండగా కరీముల్లా అసభ్యంగా ప్రవర్తించాడు. చుట్టుపక్కల వారు గద్దించేసరికి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. విచారణ అనతరం అప్పటి ఎస్‌ఐ ఎం.దుర్గామహేశ్వరరావు నిందితుడిని అరెస్టు చేసి పోక్సో కోర్టులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఛార్జిషీటు ఫైల్ చేశారు. న్యాయమూర్తి విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున గడ్డం రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వుల మేరకు గన్నవరం సబ్ డివిజనల్ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పెనమలూరు పోలీసులు 10 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. బాలిక తల్లికి రూ.50 వేలు పరిహారం కింద అందజేయాలని ప్రభుత్వానికి సూచించారు.

మంత్రుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి కృష్ణాజిల్లాలో మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర సహాయక చర్యలను పర్యవేక్షించారు. జిల్లాలో 222 పునరావాస కేంద్రాలను గుర్తించి 177 కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు మొత్తం 11,317 మందిని పునరావాస కేంద్రాలకు చేరవేశారు. కలెక్టర్ డికె.బాలాజీ కలెక్టరేట్ నుండి తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు. మొత్తం 196 పడవలు, 296 గజఈతగాళ్లను లైఫ్ జాకెట్లతో సిద్ధంగా ఉంచారు. నాగాయలంకలోని శ్రీపాద క్షేత్రం నుండి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుటుంబాలను, దెబ్బలో చిక్కుకుపోయిన నలుగురు గొర్రెల కాపరులను మత్స్యశాఖ అధికారులు సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

పునరావాస కేంద్రాలను పరిశీలించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కొత్తపేట తెలప్రోలు రాజా హైస్కూల్, సితార సెంటర్ కొండ బడిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, విఎంసిలో పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి పునరావాస కేంద్రాల్లో బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కొండ ప్రాంతవాసులకు శాశ్వత ఇళ్ల కేటాయింపు ప్రధాన సమస్యగా మారిందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే కొండ ప్రాంత ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బతకాల్సి వస్తోందన్నారు. తుపాను ప్రభావం తగ్గిన తర్వాత జక్కంపూడి కాలనీలో ఖాళీగా ఉన్న జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాలను అర్హులైన కొండ ప్రాంత ప్రజలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తుపాను సమయంలో స్థానిక ఎంఎల్‌ఎ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వకపోవడం దారుణమన్నారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ అధికారులు పునరావాస శిబిరాలకు ప్రజలను తరలించడంతో చేతులు దులుపుకోవద్దని అన్నారు. బాధితులకు శాశ్వతంగా పక్కా గహాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ శ్రేణులు తుపాను సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సూరిబాబు, సాంబశివరావు, సుబ్బారెడ్డి, గుర్రప్ప, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ కొండ ప్రాంతాలైన క్రీస్తురాజుపురం, మొగల్రాజుపురంలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు తదితరులు పర్యటించారు. కొండ చరియలు విరిగిపడిన క్రీస్తురాజుపురం సున్నపుబట్టీల సెంటర్ ప్రాంతాన్ని పరిశీలించారు. జమ్మిచెట్టు సెంటర్ బిఎస్‌ఆర్‌కె ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సిపిఎం క్రీస్తురాజపురం, మొగల్రాజుపురం కార్యాలయాలను పునరావాస కేంద్రాలుగా ప్రారంభించినట్లు చెప్పారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో కొండ చరియలు విరిగిపడి ఆరుగురు మరణించిన నేపథ్యంలో అధికారులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పలు ప్రదేశాల్లో వీధి లైట్లు పనిచేయడం లేదని, మెట్ల మార్గం ప్రమాదకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.రామన్న, తూర్పు నగర కార్యదర్శి పి.కష్ణ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.కాంతి కుమార్, నగర నాయకులు ఎన్.నాగేశ్వరరావు, స్టాలిన్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీత: మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్., ప్లాట్ నెం. 54 ఏ & బి, ఐ.డి.ఏ. కొండపల్లి, ఇబ్రహీంపట్నం మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521280. **డైరెక్టర్లు & హామీదారులు: 1. శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్ & హామీదారు),** తండ్రి: వెంకట రావు, డోర్ నెం. 72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456. **2. శ్రీమతి బోజేడ్ల నాగ తేజస్వి (డైరెక్టర్ & హామీదారు),** భర్త: అశోక్ కుమార్, డోర్ నెం. 72-24-16, ధనేకులవారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-521456.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 17-10-2019** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 27-12-2019**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

ఎ) ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ, ఐ.డి.ఏ, ఆర్.ఎస్. నెం. 45, ప్లాట్ నెం. 54-ఏ లో ఉన్న 1392.37 చదరపు గజాల విస్తీర్ణం గల పారిశ్రామిక భూమి మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్. **హద్దులు: తూర్పు:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 54 - సి, **పడమర:** ప్లాట్ నెం. 54 - బి, **ఉత్తరం:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు

బి) ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ, ఐ.డి.ఏ., ఆర్.ఎస్. నెం. 45, ప్లాట్ నెం. 54 - బిలో ఉన్న 978.49 చదరపు గజాల విస్తీర్ణం గల పారిశ్రామిక భూమి మెస్సర్స్ రాయల్ ఆగ్రో ఇంప్లిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కలదు. ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దివ్యకోలు అశోక్ కుమార్. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 54-ఏ & 54-సి, **పడమర:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 12 మీటర్ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 54-ఈ.

తేదీ: 30-09-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

CHANGE OF NAME

I, MAJIE AECHANA, W/O. GOPAL CHANDRA MAJIE (Old Name), residing at D.No. 29-25- 48/A, Vemuri Vari Street, Akash Nivas House, Suryaraopeta, Vijayawada, NTR District, Andhra Pradesh - 520002. My Name has been changed to **ARCHANA MAJIE, W/O. GOPAL CHANDRA MAJIE (New name)**. Here after my name is known as **ARCHANA MAJIE, W/O. GOPAL CHANDRA MAJIE (New name).**

ప్రకటన

మా క్లయింటు మైనేని రామమోహన గారి కుమార్తు రాజగోపాలరావు, నివాసం: కానూరు, వసంత్‌నగర్, కె.సి.పి.కాలనీ, ప్లాటు నెం.35, డో.నెం.7-232, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ చేయునది.

మా క్లయింటు ది. 23-10-2025 తేదీన కంకిపాడు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో పని నిమిత్తం వచ్చినారు. ఉదయం 11.30 ని॥ సమయమునకు తన వద్ద ఉన్న ఒరిజినల్ దస్తావేజు నెం. 8425/1981 మరియు ఇతర డాక్యుమెంట్స్‌తో ఫోటోస్టాట్ తీసుకొని వచ్చియుండగా సదరు విక్రయ దస్తావేజు 8425/1981 కనబడకుండా పోయినది అక్కడ ఎంత వెదికినా కనపడలేదు. కావున సదరు ఒరిజినల్ విక్రయదస్తావేజు 8425/1981 ఎవరికైనా దొరికిన క్రింది అడ్రస్సునకు గానీ, కంకిపాడు పోలీసు వారికి గాని ఇవ్వగలరు.

ఇట్లు
బండ్ల సాంబశివరావు, పి. నాగలక్ష్మీ
అడ్వకేట్స్
డో.నెం. 27-20-33, మ్యూజియం రోడ్డు, విజయవాడ

ఒరిజినల్ పాసు పోర్టు పోయినది

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామం. డోర్ నెం 2-9 నందు జొన్నలగడ్డ జయసూర్య తండ్రి జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఉంటున్నాను. నేను ఈ నెల 24 -10-2025న దాములూరు నుంచి కేతనకొండ గ్రామానికి జిరాక్స్ కోసం బైక్ మీద వస్తున్న సమయంలో నాకు చెందిన పాసు పోర్టు ఒరిజినల్ కార్డు **(V 2751790)** ఈ నెంబర్ గల కార్డు పోయినది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికితే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో గానీ కింది అడ్రస్ కు గానీ అందజేయగలరని కోరుతున్నాను.

జొన్నలగడ్డ జయసూర్య,
తండ్రి శ్రీనివాసరావు,
దాములూరు గ్రామం, డోర్ నెం 2-9,
ఇబ్రహీంపట్నం మండలం, ఎన్టీఆర్ జిల్లా,
ఆంధ్రప్రదేశ్. పిన్ కోడ్ 521180

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, అంగలూరు గ్రామ డో.నెం.5-139 గ్రామ నివాసులైన గొట్టిపాటి గురుపరసాదరావు, తండ్రి. రాఘవేంద్రరావుకు చెందిన అప్పటి గుంటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రస్తుతం పెదకాకాని సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో 1.ఖాళీ నివేశన స్థలము విక్రయ దస్తావేజు నెం. 3277/1986, 2. నా భార్య అయిన మూల్పూరి సుధారాణి గారికి చెందిన ఖాళీ నివేశన స్థలము విక్రయ దస్తావేజు నెం.3280-1986 మరియు 3.నా కుమారులు అయిన గొట్టిపాటి రాజీవ్, గొట్టిపాటి దినేష్ లకు చెందిన ఖాళీ నివేశన స్థలము దాఖలు దస్తావేజు నెం. 1470/1991 పై మూడు దస్తావేజులును నేను ది. 28.10.2025వ తేదీన ఉదయం గ.10.00 సమయం లో నా ఇంటి దగ్గర నుండి అంగలూరు సెంటర్‌లో జిరాక్స్ తీసుకొను నిమిత్తము నా బైక్ పై జిరాక్స్ సెంటరుకు వెళ్ళి చూసుకొనగా పై దస్తావేజులు కలిగివున్న కవరు పోయినట్లు గమనించి యున్నాను. దారిలో ఎంత వెతికినను కనిపించలేదు. నా యందు దయవుంచి పై దస్తావేజులు దొరికినవారు గుడ్లవల్లేరు పోలీసు స్టేషనుల్లో గానీ, ఈ క్రింది అడ్రస్సుకు గాని తెలియచేయగల ప్రార్థన.

ఇట్లు
గొట్టిపాటి గురుప్రసాదరావు,
తండ్రి.రాఘవేంద్రరావు, డో.నెం.5-139,
అంగలూరు, గుడ్లవల్లేరు మండలం.
సెల్: 9515923922.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి. నెం. 49/2019 ఇన్ ఓ.యస్.నెం. 91/2009

బిట్వీన్

పెదన మున్సిపాలిటీ, రిప్రజెంటెడ్ బై ఇట్స్ కమీషనర్ .... డిహెచ్‌ఆర్

మరియు

చిరివెళ్ళ రామకృష్ణ .... జెడిఆర్

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం జెడిఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 14-11-2025న ఉదయం 10-30 గం.ల నుండి పై కోర్టువారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొన దలచిన వారు సదరు వేలంపాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

వేలం వేయు షెడ్యూలు ఆస్తి వివరం :

కృష్ణాజిల్లా, పెదన సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, పెదన మండలం, పెదన మున్సిపాలిటీలోని ఆర్.ఎస్.నెం. 497/3లోని 200 చ.గ. గల స్థలమునకు హద్దులు : తూర్పు : కోమట్ల శివనాగేంద్రం గారి స్థలం, దక్షిణం : సిరివెళ్ళ రాము గారి స్థలం, పడమర : 4 గజముల వెడల్పు గల నడక దారి, ఉత్తరం : పార్థసారథి గారి స్థలం. ఈ హద్దుల మధ్య గల 200 చ.గ.ల స్థలము

డిహెచ్‌ఆర్ వాల్యూ : రూ.5,00,000/-
అమీనా వాల్యూ : రూ.12,00,000/-
మార్కెట్ వాల్యూ : రూ. 13,00,000/-
వేలం తేది : 14-11-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఓ.యస్.ఎ. శివకుమార్,
న్యాయవాది, మచిలీపట్నం

పురపాలక సంఘ కార్యాలయము, గుడివాడ

బహిరంగ వేలం నోటీసు

ఆర్.ఓ.సి.నెం.2817/2020/21: **తేది. 28-10-2025.**

గుడివాడ పురపాలక సంఘం పరిధిలో 25 సంవత్సరములు లీజు కాలము పూర్తి కాబడిన షాపు, ఖాళీగా ఉన్న షాపులు మరియు లీజు దారు మరణించిన మున్సిపల్ షాపునకు గెజిట్ నెం. 1/KST/2022 తేది.20-01-2022 నందలి నిబంధనలు మరియు ఎమ్.సి.ఆర్.113, తేది.21-07-2025 అనుసరించి ది. 04-11-2025వ తేదీ మంగళవారము ఉదయము 11.00 గంటల నుండి గుడివాడ పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

షాపుల వివరములు :-

వ.సంఖ్య	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు నెంబర్లు	రిజర్వేషన్	ధరావత్తు (రూ.)	సాల్వెన్సీ/ఎఫ్.డి.ఆర్
1	ఎస్.పి.ఎస్ (నార్త్) 1వ ఫ్లోర్	1ఎ, 2ఎ, 14ఎ 16ఎ, 25ఎ, 33ఎ, 40ఎ మరియు 41ఎ	40ఎ-ఎస్.సి. మిగిలిన షాపులు జనరల్	50,000/-	3,00,000/-
2	రత్న బిల్డింగ్ 1వ ఫ్లోర్	24, 25, 26 మరియు 27	జనరల్	50,000/-	3,00,000/-
3	కె.ఎస్.ఎమ్	1	జనరల్	50,000/-	3,00,000/-
4	ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్	5	జనరల్	50,000/-	3,00,000/-

వేలం పాటలో పాల్గొను వారు ఈ దిగువ తెల్పిన షరత్తులకు లోబడి పాల్గొన వలెను.

1. పాట కాలము నందు షాపులకు నిర్ణయించిన ధరావత్తు చెల్లించ వలెను మరియు ప్రస్తుత సాల్వేన్సీ/ఎఫ్.డి.ఆర్. సమర్పించ వలెను.
2. పురపాలక సంఘమునకు బకాయిలు ఉన్న వారు వేలం పాటలో పాల్గొనుటకు అర్హులు కారు.
3. వేలం పాట సొమ్మునకు అధనముగా ప్రభుత్వ నిబంధనలు అనుసరించి జి.ఎస్.టి చెల్లించవలసియున్నది.
4. హెచ్చు పాట దారుడు పాట ఖరారు అయిన 7 దినములలోగా 6 నెలల అద్దె డిపాజిట్ ను జి.ఎస్.టితో కలిపి చెల్లించ వలెను. మరియు రిజిష్టరు అగ్రిమెంట్ సమర్పించ వలెను.
5. గెజిట్ నిబంధనలను విధిగా పాటించ వలెను.

వేలము షరతులు, షాపు రూముకు నిర్ణయించిన కనీస అద్దె మరియు ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు సమయములలో రెవెన్యూ విభాగం నందు తెలుసుకొనగలరు. ఏ కారణము తెలపకయే వేలము పాటను వాయిదా వేయుటకు గాని లేదా తిరస్కరించుటకు గాని మున్సిపల్ కమీషనరు వారికి అధికారము కలదు.

కమీషనరు,
గుడివాడ పురపాలక సంఘం.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు శ్రీ యర్రంశెట్టి ప్రభాకర్ రావు గారి భార్య యర్రంశెట్టి లక్ష్మి, నివాసం: చెన్నూరు గ్రామం, పెదన మండలం, క్రిష్ణా జిల్లా వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని, మా క్లయింటు, శ్రీ తిరువీధుల నాగబాబు గారి భార్య తిరువీధుల ద్రాక్షయిని గారి వద్ద కొనుగోలు చేసి, విక్రయ దస్తావేజు నెం.8182/2025, తేది. 04/07/2025 గా పొందియున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అయిన 1). విక్రయ దస్తావేజు నెం. 1133/2006, తేది.04/08/2006, 2). విక్రయ దస్తావేజు నెం. 860/2002, తేది. 28/06/2002, 3). విక్రయ దస్తావేజు నెం. 859/2002, తేది. 28/06/2002 లను తిరువీధుల ద్రాక్షయిని గారి ఆధీనంలో పోగొట్టుకున్నారని మాకు తెలియజేసినారు. మా క్లయింటు, సదరు ఆస్తిపై ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నందు లోను (రుణం) (పొందుచున్నారు. కావున సదరు ఆస్థిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేది మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్ కి తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు, లేని యెడల ఎవరికీ ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయింలు, అభ్యంతరాలు మా క్లయింట్ ను మరియు ఋణదాతను ఏ విధంగా స్థిరపరచజాలవని యావన్మందికి తెలియజేయుచున్నాము.

షెడ్యూలు ఆస్తి వివరం:-

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి స.రి వారి యిలాకా, శింగరాయపాలెం పంచాయితీ ఏరియా, శింగరాయపాలెం గ్రామ ఆర్.యస్.నెం. 68-2బి, తలుపు నెం. 1-58, అసిస్మెంట్ నెం. 269 గల ఎ.సి. సి రేకుల షెడ్డు గల చ.గ. 290 ఆస్తికి హద్దులు:

తూర్పు: షేక్ కోటావలి గారి స్థలం మరియు 9 అడుగుల దారి.
దక్షిణం: పోరంబోక ఆవల ఆర్ & బి రోడ్డు.
పడమర: సానే మాధవరావు గారి స్థలం.
ఉత్తరం: కోసరాజు లక్ష్మణ రావు గారి స్థలం.

ఇట్లు,
కొండవేటి సర్వేశ్వరరావు,
కొండవేటి అలేఖ్య,
న్యాయవాదులు,
డోరు నెం. 14-482, భగత్ సింగ్ నగర్,
యన్.టి.ఆర్ బస్ స్టాప్ ప్రక్కన,
యనమలకుదురు, విజయవాడ,
ఫోన్. నెం. 9666873334.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ డా॥ చవాన్ శ్వేత W/o గేదల వెంకట వీరాస్వామి రెసిడెంట్ ఆఫ్ చావడి రెసిడెన్సి, 4వ లైను, ఆర్‌టిసి కాలని, పటమట, విజయవాడ.. వారి సంజాయిషీ పొంది ఇందుములముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్ 2023లో కానుమోలులోని ఎస్.ఆర్.ఓ. ఆఫీసు వద్ద బాపులపాడు గ్రామ వారి ఆస్తి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తయారి కొరకు కానుమోలు గ్రామ కాపురస్థుడు మరియు డాక్యుమెంట్ రైటర్ నూకల పాండురంగ విఠల్ అనే వ్యక్తిని సంప్రదించగా 14,00,000/- అక్షరాల పద్నాలుగు లక్షల రూపాయిలు తీసుకొని డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసినాడు. పిమ్మట నా క్లయింట్ డబ్బులు అవసరమైతే అల్లంశెట్టి వెంకటేశ్వరరావు అను అతనినుంచి 3 రూ. వడ్డికి 5,00,000/- రూ. ఇప్పించగా నా క్లయింటు సదరు ఆసలు, వడ్డీ చెల్లించి, ఖాళీ నోటులు, చెక్కులు తిరిగి తీసుకున్నారు. మరల డబ్బు అవసరమై పాండురంగ విఠల్‌ను సంప్రదించగా ఈసారి వడ్డీ 5/- రూ. గా 2,00,000/- రూ ఫోన్ పే ద్వారా నా క్లయింటుకు 1,90,000/- రూ ట్రాన్స్‌ఫర్ చేసి వడ్డీ క్రింద 10,000/- రూ.లు మినహాయించుకున్నాడు. నా క్లయింట్ 11వ నెల 2024 వరకు ప్రతినెల వడ్డీ క్రమం తప్పక చెల్లించి యున్నారు. అప్పు తీసుకునేటప్పుడు నా క్లయింటు వద్ద నుండి ఖాళీ ప్రామిసరీ నోట్లు, నా క్లయింటు మరియు నా క్లయింటు భర్త గారైన జి.వి.వి.స్వామి గార్లవి జాయింటు నోట్లు (2), 100 రూ. NJS స్టాంపు పేపర్లు (2), మరియు ఆస్థి యజమాని అయిన నా క్లయింటు భర్త జి.వి.వి.స్వామి గారిది ఒక (1) ప్రోనోటు తీసుకున్నారు. వాటిలో నా క్లయింటు భర్తగారైన జి.వి.వి.స్వామి (1) ఒక ఖాళీ నోటుని ఉపయోగించి రూ. 20,00,000/-లకు పూర్తి చేసి శేషపు వెంకట శివగిరి అనే వ్యక్తితో దస్తూరి చేయించి గుర్తు తెలియని వ్యక్తులతో సాక్షి సంతకాలు చేయించి తప్పుడు దావా ఓ.యస్.నెం.1/2025 గా॥ నూజివీడు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో దాఖలు చేసి నా క్లయింటును అనేక ఇబ్బందులకు గురిచేస్తూ అధిక వడ్డీ రూ. 35,00,000/-లు చెల్లించాలని, లేనియెడల మిగతా నోట్లు, NJS 100 రూ.ల స్టాంపు పేపర్లు ఉపయోగించి ఇంకా అనేక దావాలు వేసి నా క్లయింటు ఆస్తిని కాజేస్తానని నా క్లయింటును బెదిరిస్తున్నారు. కావున సదరు పాండురంగ విఠల్ వద్ద వున్న నా క్లయింటు మరియు నా క్లయింటు భర్తగారికి చెందిన ఖాళీ నోట్లు, 100 రూ. NJS స్టాంపు పేపర్లు ఉపయోగించి సదరు నూకల పాండురంగ విఠల్ గానీ, మరియెవరైననూ చేయు దావాలు, క్లయిములు నా క్లయింటును మరియు వారి భర్త జి.వి.వి. స్వామి గారిని ఏమాత్రం బైండు చేయజాలవు.

ఇట్లు
కిరణ్‌బాబు తగరం,
బి.కాం. ఎల్‌ఎల్.బి., ఎల్‌ఎల్.ఎం., (కాన్‌స్టిట్యూషన్)
అడ్వకేట్,
జిఎఫ్-2, శ్రీ అపార్ట్‌మెంట్స్,
భారత్ గ్యాస్ ఆఫీస్‌రోడ్డు, ఎల్ఐసి కాలనీ,
ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ.
సెల్ నెం : 6300114939

తుపాన్‌ను ఎదుర్కొనేందుకు పకడ్బందీ చర్యలు

• మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అధికారుల సమన్వయంతో జిల్లాలో మొంథా తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టి సిద్ధంగా ఉన్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొంథా తుపాను జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక శాఖ ఎమ్‌డి ఆమ్రపాలి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి అధికారులతో మంత్రి చర్చించారు. తీరం దాటే సమయంలో అధిక వర్షాలు కురిసినప్పుడు నగరంతో పాటు పంట పొలాలకు ముంపు ప్రభావం తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే ప్రధాన డ్రైనేజీలు అయిన శివగంగ, గుండేరు, లజ్జబండ మురుగు కాలవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల కట్టలను బలోపేతం చేయాలన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ విపత్తు వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 165 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతానికి 6,618 మంది ప్రజలను తరలించి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏఎస్పి సత్యనారాయణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటన

మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గోల్డ్ కన్వెన్షన్ హాల్, 50 వ డివిజన్లోని నారాయణపురంలోనీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. సుల్తానగరంలో మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. 50వ డివిజన్ నారాయణపురంలోనీ వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అక్కడే పైభవనంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. మంత్రి డివిజన్లోని వీధులన్నీ కాలినడకన తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు

మహిళలు రహదారి ఎత్తు తగ్గడంతో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తుందని, మోకాలి లోతులో నీరు ఉందని, పిల్లలు జ్వరాలు జబ్బులతో చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ నారాయణపురంలోనే సుందరయ్య భవన్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు ఆహారము మంచినీరు తదితర సౌకర్యాలతో పాటు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశామన్నారు. శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మచిలీపట్నం నగరంలోని 40, 42, 50 డివిజన్లో, శివగంగ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచి ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారని, వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి బయటకు దూరంగా మళ్లిస్తున్నామని అన్నారు .ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నం నియోజకవర్గంలో 18 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు మధుసూదన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు ఇలియాస్ బాష, వెంకటస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

తుపాను బాధితులను ఆదుకోవాలి

పునరావాస కేంద్రాల సందర్శనలో సిపిఎం బృందాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలంలో తుపాను ప్రభావిత గ్రామాలైన గిలకలదిండి, గరాలదిబ్బలలో పునరావాసం కోసం ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను సిపిఎం బృందం మంగళవారం సందర్శించింది. గిలకలదిండి శిబిరంలో మధ్యాహ్నం ఒంటి గంట అయినా వంటకు అవసరమైన కూరగాయలు అందించలేదు. అలానే గ్యాస్, మంచినీటి సరఫరా సక్రమంగా లేదు. ఉపాధి కోల్పోయిన వారికి ప్రభుత్వం ఇస్తానన్న రూ.3 వేలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం వెంటనే అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. గరాలదిబ్బ గ్రామంలో ఉన్న 175 మత్స్యకారుల కుటుంబాలు చెరువులు మునిగిపోయి నష్టపోయాయని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, నాయకులు సిహెచ్.జయరావు, మర్రాపు పోలినాయుడు పాల్గొన్నారు.

చల్లపల్లి: చల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. పునరావాస కేంద్రంలోని సదుపాయాలపై ఆరా తీశారు. బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న బాధితులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని తాసిల్దార్ బి.వనజాక్షిని కోరారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, జిల్లా సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు పాల్గొన్నారు.

మొవ్వ: బాధితులకు ఆహారం, నీరు, వైద్య సౌకర్యం అందించాలని, ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు అన్ని అందేలా చేయాలని సిపిఎం నాయకులు అధికారులను కోరారు. మొవ్వ హైస్కూల్ కేంద్రంలో ఉన్న 90 మంది పేదలను, నిడుమోలు హైస్కూల్లో ఉన్న పేదలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాకి రాజశేఖర్, ఉప్పలపు వెంకటాద్రి, కొడాలి కరుణాకర్‌రావు, మద్దుల బసవరావు, తప్పెట లాజర్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కొనకళ్ల రాంబాబు, పామర్తి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కాకి విజయ్ పాల్గొన్నారు.

బంటుమిల్లి: బంటుమిల్లి, పెదతుమ్మిడి పునరావస కేంద్రాలను సిపిఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో బాధితులకు దుప్పట్లు తదితర కనీస వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్‌గౌష్, వంగల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు పట్టణంలో పునరావాస కేంద్రాలను సిపిఎం నాయకులు సందర్శించి బాధితుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ఉర్దూ హైస్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విఆర్‌కెయం ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. విఆర్‌కేయం పాఠశాలలో సరైన వసతులు కల్పించలేదని అరకొర వసతులతో పాఠశాలలో ఉన్నామని బాధితులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, భోజనం సమయానికి అందడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిపిఎం నాయకులు శివ నాగేంద్రం, రాజేష్, లక్ష్మణరావు తెలిపారు.

మచిలీపట్నం రూరల్‌లో...

గుడివాడ: గుడివాడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌పిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి 155 మందిని మంగళవారం తరలించారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, నాయకులు లంకా సురేంద్ర, పి రజిని, రేపానికొండ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...

ఉయ్యూరులో...

చల్లపల్లిలో...

అగ్నిమాపక శాఖ ముందస్తు చర్యలు

ప్రజాశక్తి-గుడివాడ : మొంథా తుఫాన్ నేపథ్యంలో గుడివాడ విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ముందస్తు సన్నాహాలు చేపట్టింది. మంగళవారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు నేతృత్వంలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు తలెత్తితే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. గుడివాడలో ఎనిమిది బృందాలను సిద్ధం చేసామన్నారు. ఈ బందాలు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడులోని పునరావాస కేంద్రంలో ఉన్న నిరాశ్రయులకు టీడీపీ నేత తుమ్మలపల్లి హరికృష్ణ అండగా నిలిచారు. అన్నదానం, అల్పాహారంను ఏర్పాటు చేశారు. తుమ్మలపల్లి పరమేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున తుపాన్ బాధితులకు అండగా ఉంటానని హరికృష్ణ ప్రకటించారు.

పూడికతీత పనులు

ప్రజాశక్తి-గుడివాడ : మొంథా తుఫాన్ కారణంగా ఎంటువంటి నష్టం జరుగకుండా ఉండేలా వన్‌టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పట్టణంలో ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 27, 28 వార్డుల్లో ముందస్తు చర్యల్లో భాగంగా విజయవాడ రోడ్‌లోని మెయిన్ డ్రైన్‌లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా జంగిల్ క్లియరెన్స్, సిల్ట్ తొలగింపు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులవర్తి డేవిడ్, శొంఠి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భోజనం పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి: పునరావాస కేంద్రాల్లో తెలుగు యువత ఆధ్వర్యంలో భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పెందురు కొండ, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ కొండ, మండల అధ్యక్షులు కునపరెడ్డి వీరబాబు, డీసీ చైర్మన్ బొర్రా కాశీ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ భూపతి రమేష్, నీటి సంఘం అధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

దుప్పట్లు, అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: ముదునూరు పాఠశాలలో పునరావాస కేంద్రంను పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు పాలడుగు సత్యనారాయణ సందర్శించారు. గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, ఇతరులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జ్ఞానశేఖర్, పల్లపోతు శ్రీనివాసరావు, ఏసుబాబు, డెకా సుబ్రమణ్యం పాల్గొన్నారు. శాయిపురంలో పునరావాస కేంద్రాన్ని సర్పంచ్ జాన్బాషా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

1800 మందికి పునరావాసం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో మంగళవారం సాయంత్రం నాటికి 1800 మంది వచ్చినట్లు కోడూరు మండలం ఇంచార్జ్ తాసిల్దార్ కిరణ్మయి తెలిపారు. దాదాపు రెండు వేల మంది వరకు ఈ శిబిరంలో తలదాచుకోవడానికి దిగు ప్రాంత ప్రజలు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అంత మంది ఈ కేంద్రంలో పట్టే అవకాశం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో బాలింతలు, గర్భిణీ స్త్రీలు అనేక అవస్థలు పడుతున్నామని తెలిపారు.కోడూరు మండలం సిపిఎం నాయకులు పోలబత్తిన మోహన్రావు, ఆవుల బసవయ్య బాధితులతో మాట్లాడి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ : ఆటో డ్రైవర్లను టిడిపి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ 12వ మహాసభ మంగళవారం బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరి ప్రసాదరావు సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్.సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత బస్సు కారణంగా నష్టపోయిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్‌కి అమలు చేస్తామని చెప్పి మోసం చేసిన కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులంతా భవిష్యత్తులో జరగబోయే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వ విధానాల కారణంగా ఆటో మోటార్ రంగం పూర్తిగా దెబ్బతిని జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే పద్ధతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ ఆటో, మోటార్ కార్మికులపై ఒకపక్క బారాలు వేస్తూ మరొకపక్క ఆటో కార్మికులను ఆదుకుంటామని

చెప్పటం సిగ్గుచేటన్నారు. ఆటో డ్రైవర్ల అందరికీ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఆటో, మోటార్ కార్మికులు ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.

26 మందితో నూతన కమిటీ...

26 మందితో నూతన కమిటీ ఏర్పడింది. సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులుగా కె.దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా ఎం. హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, కార్యనిర్వాహక కార్యదర్శి డి. కోటయ్య, కోశాధికారి బి,విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి పి. తిరుపతయ్య, ఉపాధ్యక్షులు పి. గణేష్ (చిన్న) బి.కుమార్, ఎన్నికయ్యారు.

తుపాను బాధితులకు అండగా ఉంటాం : జెసి

ప్రజాశక్తి- నందిగామ : మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పేర్కొన్నారు. నందిగామ డివిఆర్ కాలనీ, ఐతవరం తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఆమె మంగళవారం పరిశీలించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణతో కలిసి సందర్శించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రం, పునరావాస కేంద్రం, నందిగామలో వరద ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. తుపాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని జేసీ ఇలక్కియ సూచించారు.

కొండ ప్రాంతాల్లో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మొంథా తుఫాన్ నేపథ్యంలో సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పశ్చిమంలోని 49, 50వ డివిజన్ టైలర్ పేట, గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతాల్లో పర్యటించారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగా సిపిఎం కార్యాలయం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో సహాయక శిబిరం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా సత్యబాబు వెల్లడించారు. నగరపాలక సంస్థ పాఠశాలలో కస్తూరి సీతారామయ్య, మరుపిల్లచిట్టి ఎలిమెంటరీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలకు రావాలని డివిజన్ వాసులకు విజ్ఞప్తి చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని ఎడిహెచ్ అధికారులకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ పర్యటనలో స్థానికనాయకులు పి.మహేష్, పి.ప్రసాద్. జి.దుర్గాప్రసాద్, వై.రాజు, కె.లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొంథా తుఫాను కారణంగా నగరంలో కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలుల వల్ల కొండ రాళ్ళు, చెట్లు, హోర్డింగులు విరిగిపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు.

అందువల్ల కొండ ప్రాంతాలు, పాత భవనాల్లో నివాసాలు ఉండే వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కోరారు. మంగళవారం ఉదయం 19వ డివిజన్‌లోని రెల్లీస్ కాలనీలో రూ.16 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాలనీలోని ప్రహరీగోడ శిథిలావస్థకు చేరడంతో ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న గోడను తొలగించి పటిష్టమైన ప్రహరీగోడ నిర్మాణానికి ప్రత్యేకంగా అనుమతులతో పనులను చేపట్టామని చెప్పారు.

సహాయక చర్యల్లో లంక లితీష్

ప్రజాశక్తి-మైలవరం : మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో

స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో మైలవరంలో మంగళవారం కూడా సహాయక చర్యలు కొనసాగించారు. ఎస్‌సి కాలనీలో ప్రమాదకరంగా ఉన్న కాలువకు పూడికతీయించి వర్షపు నీరు పోయేందుకు చర్యలు చేపట్టారు. మైలవరంలోని పలుచోట్ల డ్రైన్లకు పూడిక తీయించారు. పునరావస కేంద్రాల్లో ఉన్న వారికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

పారిశ్రామికవాడలో ఇండస్ట్రియల్ పార్టర్‌షిప్ డ్రైవ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఎపిఐఐసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ కిషోర్ ఆదేశాల మేరకు ఎపిఐఐసి ఇండస్ట్రీ పార్ట్నర్షిప్ డ్రైవ్ ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు

నిర్వహిస్తున్నట్లు ఐలా కమిషనర్ కె సీతామహాలక్ష్మి, ఐలా సెక్రెటరీ బి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పారిశ్రామికవాడలో రోడ్లకు ఇరువైపులా చెత్తను తొలగించడం, చెట్లను నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు. సోమవారం, మంగళవారం రోడ్లను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐలా కమిటీ సభ్యులు, ఐలా మేనేజర్ టి భాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అబ్దుల్ కలాం అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీకి ఉపాధ్యాయులు మిక్కిలి యెషయా బాబు, సిహెచ్.కృపావతి డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డులు - 2025 సాధించారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్పీఎల్ టీవో) ఆధ్వర్యంలో ఈ నెల 26న

గుంటూరులో జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఈ అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీతలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు ప్రదానం చేసినట్లు వారు తెలిపారు. కొండపల్లిలో శాంతినికేతన్ హైస్కూల్ అధినేతగా యెషయా బాబు వ్యవహరిస్తుండగా, ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం సీతారాంపురం ఎంపీయూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయినిగా కృపావతి పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అబ్దుల్ కలాం అవార్డులు లభించడం సంతోషంగా ఉందని, తమపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. విద్యారంగం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మొంథా తుఫాను సహాయం కోసం ఇబ్రహీంపట్నం కొండపల్లిలో రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేసినట్లు ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన గ్రామంలో పర్యటించి మాట్లాడుతూ రెస్పాన్స్ టీంలో వెంకటేశ్వర్లు (తహశీల్దార్), శకుంతల దేవి (ఎంపీడీవో), రమ్య కీర్తన (మున్సిపల్ కమిషనర్), చంద్రశేఖర్ (సర్కిల్ ఇన్స్పెక్టర్), వెంకన్న (ఎలక్ట్రికల్ ఏఈ ఇబ్రహీంపట్నం), పవిత్ర (ఎలక్ట్రికల్ ఏఈ కొండపల్లి) ఉన్నట్లు తెలిపారు. మండలంలో 11 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని మండల పరిషత్ స్కూల్, కొండపల్లి బాలికొన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, దాములూరు కాచవరం చిలుకూరు గ్రామాలకు కాచవరంలోని కమ్యూనిటీ హాల్, మూలపాడు, త్రిలోచనపురం కలిపి మూలపాడు హైస్కూల్, జూపూడి కి ఏ కాలనీ కళ్యాణ మండపం, కేతన కొండ హైస్కూల్, గుంటుపల్లి ఎంపీపీ స్కూల్, తుమ్మలపాలెం ఎంపీపీ స్కూల్, ఈలప్రోలు రైల్వే ఇన్స్టిట్యూట్ గుంటుపల్లి లలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గుంటుపల్లి గ్రామంలో రైతులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

సిపిఎం ఆధ్వర్యంలో పునరావాస శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : తుపాను బాధితుల కోసం సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో మోటూరి హనుమంత రావు శ్రామిక భవన్లో మంగళవారం నుండి పునరావాస శిబిరాన్ని ప్రారంభించి నట్లు సిపిఎం పశ్చిమ నగర

కార్యదర్శి బోయి సత్యబాబు వెల్లడించారు. తుఫాన్ వల్ల ఇబ్బందులు పడే వారు ఈ శిబిరాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు సిపిఎం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఈవీ నారాయణ, కే సూరిబాబు, నాయకులు సాంబయ్య, ఎన్ గురప్ప, జి రాజు, ఏ శ్రీను, ఎ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

3 వేల మంది తరలింపునకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తుపాను కారణంగా నగరంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తూర్పు నియోజకవర్గంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు. మొగల్రాజపురం జమ్మిశెట్టి సెంటర్ వద్ద ఉన్న బోయపాటి శివరామకష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, పటమటలంక మున్సిపల్ స్కూల్, పటమట జిడిఈటి మున్సిపల్ స్కూల్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. తూర్పు నియోజకవర్గంలో సుమారు 3 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. కేంద్రాల్లో మున్సిపల్, శానిటేషన్, వాటర్, మెడికల్, రెవెన్యూ అధికారులు ఉండే విధంగా ఏర్పాట్లు చేశారు.

బుక్ ఫెస్టివల్‌కు రావాలని సిఎంకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విజయవాడ బుక్ ఎగ్జిబిషన్‌కు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆహ్వానించింది. 2026 జనవరి 2న విజయవాడలో నిర్వహించనున్న ఈ 36వ బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలని

సొసైటీ అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు, ఏపీ ప్రింటర్లు, పబ్లిషర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ మోహన్ సీఎంను ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు బుక్ ఫెస్టివల్ సొసైటీ పేర్కొంది. దక్షిణ భారత దేశంలోని పుస్తక పబ్లిషర్లు, ప్రింటర్లు, పాఠకులు పెద్దఎత్తున హాజరు కానున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. అందరిలో పుస్తక పఠనంపై ఆసక్తి పెరిగేలా బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించటంపై బుక్ ఫెస్టివల్ సొసైటీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

పునరావాస కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బూదవాడ, రావిరాల, వేదాద్రి, ముత్యాల గ్రామాలతో పాటు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మంగళవారం పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో గల మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు. పట్టణంలోని

మార్కెట్ యార్డ్‌లో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. తుపాను పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకష్ణ, మండల తాసిల్దార్ మనోహర్, ఎంపీడీవో జి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

మొంథా అలజడి

గుడ్లవల్లేరులో...

- ఈదురుగాలులకు కూలిన చెట్లు
- నిలిచిపోయిన రాకపోకలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- 162 పునరావాస కేంద్రాల్లో బాధితులు
- రెండు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధం

కృష్ణాజిల్లాలో మొంథా తుపాను అలజడి సృష్టించింది. మంగళవారం మోస్తరు వర్షం కురుస్తూ బలమైన ఈదురుగాలులు వీచాయి. పలుచోట్ల చెట్లు నేలకొరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. జిల్లాలో ఏర్పాటు చేసిన 162 పునరావాస కేంద్రాల్లో 6,618 మంది బాధితులు పునరావాసం పొందుతున్నారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొంనేందుకు మచిలీపట్నం, గుడివాడల్లో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి.

కోడూరులో నేలకొరిగిన వృక్షం, విద్యుత్ తీగలపై పడిన తాటిచెట్లు

సమర్థవంతంగా ఎదుర్కొంటాం

కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొంటామని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మచిలీపట్నం మండలంలోని తాళ్లపాలెం పంచాయతీ గిరిపురంలో మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి సుభాష్ మంగళవారం సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, ప్రమాదాలు జరిగే ప్రాంతాల నుండి ప్రజలను తరలించేందుకు 222 సురక్షిత పునరావాస కేంద్రాలను గుర్తించామన్నారు. అందులో అవసరాన్ని బట్టి 165 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 2,497 కుటుంబాలకు కావలసిన మంచినీరు, ఆహారం తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లాలో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా మొబైల్ నెట్వర్క్ సంబంధించి అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేసామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తుపాను ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోతురాజు, కుంచె నాని, ఎంపీడీవో వెంకటేశు, తహసిల్దారు నాగభూషణం మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం పర్యటిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

గుడ్లవల్లేరులో విద్యుత్ పునరుద్ధరణ

విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు గ్రామ పంచాయితీలో మొంథా తుఫాన్ చర్యలలో భాగంగా పంచాయతీ కార్యదర్శి బి వెంకట రమణ పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో విద్యుత్ తీగలపై గాలికి కూలిన చెట్లను పంచాయితీ సిబ్బందిచే తొలగింపు చర్యలు చేపట్టి రవాణాకు ఎటువంటి అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేశారు. ఎలక్ట్రికల్ సిబ్బందిచే విద్యుత్ అంతరాయం కలుగకుండా వెంటనే చర్యలు చేపట్టి విద్యుత్తు పునరుద్ధరించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో 33 కెవి లైన్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డురావడంతో పెద్ద మంటలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏడిఇ కిరణ్ వారి బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ప్రమాదకరంగా హోర్డింగ్‌లు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

మండల పరిధిలోని గన్నవరం, కేసరపల్లి రహదారుల వెంట విద్యుత్ లైన్లకు అతి దగ్గరగా అత్యధిక ఎత్తులో ఏర్పాటు చేయబడిన వ్యాపార ప్రచార బోర్డులు ప్రమాదకరంగా మారాయి. తుపాన్ నేపథ్యంలో బలమైన గాలుల వల్ల ఈ హోర్డింగ్‌లు విద్యుత్ లైన్ల మీద పడటం వల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

అవనిగడ్డలో చెట్లను తొలగిస్తున్న పోలీసులు

కూలిన చెట్లు

- కృత్తివెన్నులో రైతుకు గాయాలు

ప్రజాశక్తి-కోడూరు: తుపాన్ ప్రభావంతో వీస్తున్న భారీ ఈదురు గాలులకు కోడూరు వివర్స్ కాలనీలో రేకుల షెడ్డు విరిగి పక్క ఇంటి ముందు పడింది. భారీ వృక్షాలు కూలిపోవడంతో కోడూరు మండల వ్యాప్తంగా విద్యుత్‌కు అంతరాయం కలిగింది. విద్యుత్ వైర్లపై పడిన చెట్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. స్వతంత్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర మెయిన్ రోడ్డుపై విద్యుత్ ట్రాన్స్ఫారంపై తాడిచెట్టు విరిగిపడింది. శ్రీ కోట రాఘవయ్య కాలేజీ దగ్గర గల ఏళ్ల నాటి భారీ వృక్షం నేలకొరిగింది. కోడూరు నుంచి ఇరాలి, రామకృష్ణాపురం, ఉటగుండం గ్రామాలకు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి, కోడూరు నుంచి అవనిగడ్డ వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా చెట్లు పడిపోవడంతో రాకపోకలు స్తంభించాయి. **అవనిగడ్డ:** తుపాను గాలుల కారణంగా మండలంలోని పలు ప్రాంతాలలో చెట్లు విరిగి రోడ్డుపై అడ్డంగా పడుతున్నాయి. గుడివాకవారిపాలెం వద్ద భారీ చెట్టు రహదారిపై విరిగిపడటంతో అవనిగడ్డ నాగాయలంక రహదారిపై వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ కె.శ్రీనివాస్ వెంటనే స్పందించి చెట్టును తొలగించారు. అవనిగడ్డ నుండి పాత ఎడ్ల లంక వెళ్లే దారిలో కూడా రెండు చెట్లు విద్యుత్ వైర్లపై పడటంతో వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయి. దీంతో స్పందించిన పోలీసు సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. కొబ్బరి చెట్టుపడి కోయి సుబ్బారావు అనే రైతుకు తీవ్ర గాయాలు. **కృత్తివెన్ను:** కత్తివెన్ను పంచాయతీ పరిధిలో వాలంక గ్రామంలో తన పొలంలో ఉన్న పశువులను చక్కబెట్టి తన పనులు ముగించుకుని ఇంటికి వచ్చేస్తున్న సమయంలో కొబ్బరి చెట్టు పడి రైతు కోయు సుబ్బారావుకు గాయాలయ్యాయి. స్థానికులు కొబ్బరి చెట్టును తొలగించి గాయపడిన సుబ్బారావును కృత్తివెన్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. **కంకిపాడు:** తుపాను నేపథ్యంలో ప్రమాదాలను నిరోధించే ముందస్తు చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉప్పులూరు నుండి కేసరపల్లి వెళ్లే మార్గం మధ్యలో ఉన్న బుడమేరు వంతెనపై రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేశారు. **మచిలీపట్నం రూరల్:** తుపాన్ ప్రభావంతో వేగంగా వీస్తున్న గాలులకు మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ రోడ్డులో, వాడపాలెం, నెలకుర్రు తదితర గ్రామాల్లో ప్రధాన రహదారులపై వృక్షాలు కూలుతున్నాయి. పంచాయతీ సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. బీచ్ రోడ్డులో తాడిచెట్టు కరెంటు తీగలపై పడగా మచిలీపట్నం ఎంపిడిఓ వెంకటేష్ దగ్గర ఉండి సిబ్బంది సాయంతో చెట్లను తొలగిస్తున్నారు.

గన్నవరం వద్ద హైవేపై ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్

గుడివాడలో అగ్నిమాపక శాఖ ముందస్తు సన్నాహాలు

కంకిపాడులో పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులు

సరస్వతికి నివాళులు

ప్రజాశక్తి-గంపలగూడెం: సిపిఎం గంపలగూడెం పట్టణ కార్యదర్శి మీసాల గోపాలరావు తల్లి సరస్వతి (85) మయోభారంతో మృతి చెందారు. మంగళవారం పలువురు పార్టీ నాయకులు సరస్వతి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు మల్లవరపు కుటుంబరావు, గువ్వల సీతారాంరెడ్డి, గుంటుపల్లి వీరభద్రం, జానపాటి వెంకటేశ్వరరావు, బండి వీరబాబు, బండి సత్యనారాయణ, తేలూరు శాంతకుమారి, అన్నా దొరై, డి.నాగేశ్వరరావు తదితరులు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

నేత్రాలు సేకరణ: వయోభారంతో మృతి చెందిన మీసాల సరస్వతి నేత్రాలను లైన్స్ క్లబ్ సభ్యులు సేకరించారు. సరస్వతి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు తిరువూరు లైన్స్ క్లబ్ ప్రతినిధి గోగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రి బృందం నేత్రాలను సేకరించారు.

సిపిఎం సభ్యుడు కుటుంబరావు మృతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త, ఆ గ్రామ శాఖ సభ్యుడు బడిపాటి కుటుంబరావు (68) ఆదివారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఆయన మతి చెందారు. 30 సంవత్సరాలుగా సిపిఎం సభ్యునిగా ఉంటూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. కుటుంబరావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబరావు మతదేహంపై సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

రెడ్డిగూడెంలో ఆర్‌డిఒ పర్యటన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మొంథా తుఫాను నేపథ్యంలో తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి మాధురి మంగళవారం రెడ్డిగూడెంలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. కోతుల వాగులో ఉన్న చెత్త తొలగించే పనిని పరిశీలించారు. రంగాపురం విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించి తగు సూచనలు చేశారు. పలు గ్రామాల్లో పర్యటించి అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుశీలదేవి, ఎంపిడిఒ టికెవి రమణ, పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన తంగేళ్లబీడు కాలనీలో మున్సిపల్ కమిషనర్ మనోజ, తహశీల్దార్ నాగమణి మంగళవారం సందర్శించారు. తుపాను నేపథ్యంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఇంట్లో నుండి బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షంపు నీరు చేరితే వెంటనే పునరావస కేంద్రాలకు రావాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, టిపీఓ నాగమల్లేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ సత్యనారా యణ, ఎంపిడిఓ రవి మండలంలోని ముస్తికుంట్ల గ్రామంలో పగిడిపల్లి కొండయ్య వృద్ధ దంపతుల పూరిల్లు శిథిలావస్థలో ఉండటంతో వారికి ఆరోగ్య కేంద్రంలో పునరావాసం కల్పించారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి ఎ.కొండూరు : మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పత్తి పంటకు వెంటనే నష్టపరిహారం చెల్లించి, పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు ఎ. కొండూరు తహశీల్దార్ కె.లక్ష్మీకి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు ఎపి రైతు సంఘం ఎ.కొండూరు మండల మహాసభ ఎ.కొండూరులోని సిపిఎం కార్యాలయంలో బొమ్మెన శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం దెబ్బతింటోందన్నారు. ఒకవైపు ఎరువుల ధరలు పెంచుతూ.. పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా రైతులను దివాళా తీయిస్తున్నాయన్నారు. కల్తీ విత్తనాల వలన దిగుబడులు తగ్గాయన్నారు. పత్తి పంటకు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి మండలంలో చేసిన పోరాటాలు వివరిస్తూ నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా సోమా మోహన్‌రావు (యోహాను), కార్యదర్శిగా రావుల రామకృష్ణతోపాటు మొత్తం 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సభలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి వెంకటేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి.ఆనందరావు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జెసి

ప్రజాశక్తి-కంచికచర్ల : విపత్తును ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా అన్నారు. కంచికచర్ల మండలంలో మంగళవారం ఆమె పర్యటించారు. పరిటాల గ్రామంలో జాతీయ రహదారి పక్కన పంట పొలాలను, చెరువు గట్లను పరిశీలించారు. చెరువు గట్లు పటిష్టంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తలలించాలన్నారు. కంచికచర్ల ఓసీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, వసతులను ఆడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ, తహశీల్దార్ నరశింహారావు, ఎంపీడీఓ డి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. నందిగామ రూరల్ సిఐ చవాన్ పలు గ్రామాల్లో పర్యటించారు.

పునరావాస కేంద్రానికి తరలింపు

ప్రజాశక్తి-గంపలగూడెం: తుపాను నేపథ్యంలో గంపలగూడెం మండల వ్యాప్తంగా 21 రెవెన్యూ గ్రామాల్లో అవసరమైన సహాయక చర్యలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. మండల వ్యాప్తంగా సమస్యాత్మక ప్రదేశాల్లో తాశీల్దార్ రాజకుమారి, పిడిఓ టి.సరస్వతి పర్యటించారు. తోట మూలకు చెందిన డేరా బుడగ జంగాలు 20 కుటుంబాలను స్థానిక ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్‌కు తరలించారు. ఊటుకూరు, పెద్ద కొమెర, కనుమూరు, నెమలి, ఆర్లపాడులలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే తెలియజేసేందుకు తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ నిషేధం ఎత్తేయడం అన్యాయం

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-ఎ.కొండూరు : అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ నిషేధాన్ని ఎత్తివేయడం అన్యాయమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ఎ.కొండూరు మండలం చీమలపాడులో జిల్లా అధ్యక్షుడు వి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అసైన్డ్ భూములపై 9/77 చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని తీర్మానం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కోట కళ్యాణ్ మాట్లాడుతూ అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్‌పై ఉన్న నిషేధాన్ని త్వరలోనే తొలగించి రాష్ట్ర ప్రజలకు తీపి కబురు చెబుతామని ఈ నెల 24న జరిగిన మంత్రివర్గ ఉప సంఘం ప్రకటించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వాల నుండి లబ్ధిపొందిన దళిత, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను పలుకుబడి కలిగిన వారికి, గ్రామీణ సంపన్నులకు కట్టబెట్టడానికే ఫ్రీ హోల్డ్‌పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడానికి రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం చేసిందన్నారు. అసైన్డ్ భూములకు రక్షణ కవచంగా ఉన్న 9/77 చట్టాన్ని యధాప్రకారంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు, భూక్యా జమలమ్మ, రుక్మిణీ, లంకా వెంకటేశ్వర్లు, సోమా ఆనందరావు పాల్గొన్నారు.

అందరూ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మంగళవారం పర్యటించారు. వార్డుల్లో ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులతో తొలగించారు. మొంథా తుపాన్ నేపథ్యంలో కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు ఇబ్రహీంపట్నం, కొండపల్లిలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, ఎన్‌డిఆర్ఎఫ్, పోలీస్ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ పర్యటనలో కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, ఏఈ మౌస్మీ గనియా, పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్‌కు గుండె పోటు

- తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - తిరువూరు : బస్సు డ్రైవర్ గుండెపోటుతో బాధపడుతూ కూడా ప్రయాణికులను సురక్షితంగా కాపాడిన సంఘటన తిరువూరులో మంగళవారం చోటు చేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడకు ప్రయాణికులతో వస్తుంది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తిరువూరు బోసు బొమ్మ సెంటర్‌లోని సత్య నర్సింగ్ హోమ్ సమీపంలోకి రాగానే డ్రైవర్ నాగేశ్వరరావుకు ఆకస్మాత్తుగా గుండెలో నొప్పి రావడంతో వెంటనే బస్సును పక్కకు అపారు. ప్రయాణికుల స్పందించి వెంటనే విజయవాడ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆర్టీసీ కార్మికులు తెలిపారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ద్వారా మొత్తం రూ.11 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నిధులతో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లో రూ.36 లక్షల చొప్పున 17 కొత్త విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పిఎం ఎబిఐఎం పథకం కింద జగ్గయ్యపేట (బూధవాడ), పెనుగంచిప్రోలు (నవాబుపేట) ప్రాంతాలకు రూ.55 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని, అసంపూర్తిగా ఉన్న 18 భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించబడ్డాయని తెలిపారు.

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం పిఎసిఎస్ నందు ఇటీవల మరణించిన చావా పుల్లయ్య కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు, జీవిత బీమా పాలసీ నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును పుల్లయ్య భార్య చావ విమలకు గౌరవరం పిఎసిఎస్ చైర్ పర్సన్ కట్టా వెంకట నరసింహారావు, సొసైటీ సీఈఓ నెట్టెం నాగేశ్వరరావు, పసల రమేష్ బాబు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పంట రుణం పొందిన రైతులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, పిఎసిఎస్ భాగస్వామ్యంతో కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా జీవిత బీమా పాలసీ అమలు చేయబడుతుంది. దానిలో భాగంగా బీమా చెక్కును నేతలు అందజేశారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి -చందర్లపాడు: బాలికపై ఓ యువకుడు అత్యాచారం జరిగిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలికకు విజయవాడకు చెందిన షేక్ చిన్ను అనే యువకుడితో ఇంస్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో షేక్ చిన్ను అతని స్నేహితులు పులివర్తి వినయ్, కోటా జాషువా, కోటా రుషితో కలిసి ముపాళ్ళకు వచ్చారు. బాలిక ఒంటరిగా ఉండడంతో ఇంట్లోకి చొరబడి బలవంతంగా అత్యాచారం చేశారు. బాలిక తల్లి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

ఆందోళనలో రైతన్నలు

ప్రజాశక్తి-వత్సవాయి : మొంథా తుపాను ప్రభావంతో పత్తి, బొప్పాయి, మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల పాటు ఈదురు గాలులతో భారీ వర్షాలు పడుతున్నారు. వర్షాలకు కొన్నిచోట్ల పత్తి తీయకుండానే చెట్లకు ఉండిపోయాయి. తుపాను వల్ల పత్తి తడిసి రంగుమారి నలుపుగా వచ్చే ప్రభావం ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే వాతావరణం సహకరించిన ప్రాంతంలో పత్తి తీతకు కూలీలు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతుంటే.. మరో పక్క ఈ తుపానుల వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

బాధితులకు భరోసా

పునరావాస కేంద్రాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కంకిపాడులో...

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): నియోజకవర్గంలో తుపాను బాధితులకు సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. గన్నవరం మండలంలో కేసరపల్లి, చనుపల్లివారిగూడెం, కట్టుబడిపాలెం, కొండపావులూరు, పురుషోత్తపట్నం గ్రామాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 450 మందికి పైగా బాధితులకు తాత్కాలిక వసతులు అందించారు. ఈ సందర్భంగా కేసరపల్లి పునరావాస కేంద్రంలోని బాధితులను కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే వెంకట్రావు బాధితులకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పరిస్థితి తీవ్రతరమైతే సొంత నిధులు వెచ్చించి, కళ్యాణ మండపాలు అద్దెకు తీసుకుని బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పునరావాస కేంద్రంలో భోజనం రుచి చూసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎఎంసి ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, నాలుగు మండలాల నాయకులు గూడపాటి తులసీమోహన్, దయ్యాల రాజేశ్వరరావు, కొలుసు రవీంద్ర, గన్నవరం వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్, జాస్తి శ్రీధర్, మేడేపల్లి రమా తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి:** మెరకనపల్లి, చిరువోలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పరిశీలించారు. పునరావాస కేంద్రాలలోని వారికి మంచి ఆహారాన్ని అందించడంతో పాటు పారిశుధ్యాన్ని, వైద్య సదుపాయాలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెదప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని టిడిపి నాయకులు పరిశీలించారు. బాధితులకు మధ్యాహ్న భోజనాన్ని నాయకులు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, పెదప్రోలు పిఎసిఎస్ అధ్యక్షులు నాదెళ్ల శరత్ చంద్రబాబు, నాదెళ్ల రాజేష్, డోకిపర్తి బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** స్థానిక హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రాము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నాగేశ్వరావు, కమల్, బాష, మట్ట నాగబాబు పాల్గొన్నారు. ముంజులూరు గ్రామంలో పునరావాస కేంద్రాన్ని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండల పరిధిలో 80 మంది ఆరు పునరావాస కేంద్రాల్లో ఉన్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు. ఎంపిడీవో మహమ్మద్ ఇమ్రాన్, తహసీల్దార్ బి.లోకరాజు పునరావాస కేంద్రాలను సందర్శించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. **ఉయ్యూరు:** పునరావాస కేంద్రాల్లో వసతులు, భోజనం ఏర్పాట్లను తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిడీవో శేషగిరిరావు పరిశీలించారు. ఉయ్యూరులో 3, మండల పరిధి గ్రామాల్లో 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఏడు వందల మందిని తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు. **అవనిగడ్డ:** పులిగడ్డలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఎంపిడీవో ఎం.మరియాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. శిబిరంలో ఆహారం, తాగునీరు అన్ని సౌకర్యాలు వినియోగించుకొని తుఫాను తగ్గేవరకు ఇక్కడే ఉండాలని సూచించారు. వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు బాధితులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు తోట శివప్రసాద్, మాజీ యువజన విభాగం మండల అధ్యక్షుడు విశ్వనాథపల్లి చందు, యువ నాయకులు గోళ్ళ మణికంఠ తదితరులు పాల్గొన్నారు. **నందివాడ:** మండలంలోని జనార్ధనపురం, నందివాడ, వెన్నెన్నపూడి, తమరిశ, రుద్రపాక, గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాసా కేంద్రాలను తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి పరిశీలించారు. అనంతరం లక్ష్మీనరసింహాపురం గ్రామంలో పూరి గుడిసెలో ఉంటున్న కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సచివాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, ఎస్.రంగారావు, పెంటయ్య పాల్గొన్నారు. మండలంలోని జొన్నపాడు గ్రామంలో తుఫాన్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను గుడివాడ డిఎస్‌పి వి.ధీరజ్ వినీల్, నందివాడ ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనర్దానపురం టిడిపి నాయకులు కె. అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **గూడూరు:** గూడూరు, పోసినవారిపాలెం, కప్పలదొడ్డి, ఆకులమన్నాడు, రామరాజుపాలెం, మల్లవోలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసి ఛైర్మన్ పోతనస్వామి, గోపి నాగబాబు, సిరివెళ్ల శ్రీను, ఎన్ఏ బేగ్, కొరియర్ శ్రీను, పోతన రామోజీ, కట్ట మునేశ్వరరావు, కునపరెడ్డి పెద్దిరాజులు, సర్పంచ్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు మండలంలో 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 500కు పైగా బాధితులు ఉన్నారని అధికారులు తెలిపారు. పెనమలూరు మండలంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పెనమలూరులో పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పరిశీలించారు.

గన్నవరంలో...

మోపిదేవిలో...

కోడూరులో పర్యటిస్తున్న ఎస్‌పి విద్యాసాగర్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ: తుపాన్ ప్రభావం దృష్ట్యా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ బాధితులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పునరావాస కేంద్రంలో శుభ్రమైన వాతావరణం, తాగునీరు, ఆరోగ్య వంతమైన ఆహారం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కట్టుదిట్టం చేయడంతో పాటు ప్రజల ఇళ్ల వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తీర ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక సిబ్బందిని తగిన స్థాయిలో మోహరించి ఎలాంటి అత్యవసర పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంచామని ఎస్పీ తెలిపారు. తుఫాను ప్రభావం కొనసాగుతున్నంత వరకు ప్రజలు బీచ్‌లకు వెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, అవనిగడ్డ సీఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు శివారు స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు పరిశీలించారు. కోడూరు మండల వ్యాప్తంగా చేసిన ఏర్పాట్ల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 200 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అన్నిచోట్లా బందోబస్తు ఉంచామని ఎస్‌పి చెప్పారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఐదు పునరావాస కేంద్రాల్లోని తుఫాను బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆహారం, పండ్లు, బిస్కెట్లు, రొట్టెలను పంపిణీ చేశారు. రెడ్రా సోసైటీ సీనియర్ సభ్యులు వంగర

శేషగిరి, తుంగల గిరి, దివి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజనాల వీరబాబు, సామర్ల మల్లికార్జునరావు, గరికపాటి హరిప్రసాద్ తదితరులు పునరావాస కేంద్రాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. చిన్నపిల్లలు, వద్ధులు, మహిళలకు అవసరమైన ఆహార పదార్థాలను అందించారు.

కొండలమ్మ ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో 17వ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవార్కి అభిషేకం, వివిధ రకముల పుష్పములతో పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఈడే మోహన్, సభ్యులు తూము రాజ్య లక్ష్మి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, టిడిపి నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకులు నాగ వెంకట లీల శేఖర్, గుడ్లవల్లేరు పిఎసిఎస్ అధ్యక్షులు వెనిగళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

పునరావాస కేంద్రాలకు భారీగా తరలివచ్చిన ప్రజలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి ప్రజలు మంగళవారం తరలివచ్చారు. పునరావాస శిబిరానికి వచ్చిన తుఫాను బాధితులకు రూ.3 వేలు అందజేస్తారని ప్రచారం జరగడంతో గ్రామంలో ప్రభుత్వం గుర్తించిన వారు కాకుండా అదనంగా వందల సంఖ్యలో శిబిరానికి రావడంతో అధికారులు వారిని అడ్డుకున్నారు. ప్రభుత్వం మూడు వేల రూపాయలు ప్రకటించలేదని అది తప్పుడు ప్రచారమని చెప్పి పంపించి వేశారు. ఇదే విధంగా అవనిగడ్డలోని అన్ని పునరావాస కేంద్రాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో అధికారులు తలలు పట్టుకున్నారు.

ప్రభాకర్ సాహసయాత్ర అభినందనీయం : సిఐ

ప్రజాశక్తి-కంకిపాడు: రష్యాలో 5642 మీటర్ల ఎత్తైన ఎల్బ్రాస్ పర్వతాన్ని అధిరోహించడం గొప్ప విషయమని, పోరంకి గ్రామానికి చెందిన అనుమోలు ప్రభాకర్ ఈ సాహసయాత్రను విజయవంతంగా ముగించడం అభినందనీయమని సిఐ మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను సత్కరించారు. ఎంతో మంది యువతకు మార్గదర్శకుడిగా అనుమోలు ప్రభాకర్ కఠోరమైన లక్ష్యాలను ఎంచుకుని రష్యాలో ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, సురేష్ పాల్గొన్నారు.

జల సంరక్షణ సామాజిక బాధ్యత

వాటర్ మెన్ రాజేంద్రసింగ్

ప్రజాశక్తి-అవనిగడ్డ: జల సంరక్షణ ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా స్వీకరించాలని భారతదేశ వాటర్ మెన్ డాక్టర్ రాజేంద్ర సింగ్ సూచించారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో భారత జల పునరజీవ ఉద్యమ నాయకుడు, రామన్ మొగాసేసే అవార్డు గ్రహీత, వాటర్ మెన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్‌కు మండలి వెంకటకృష్ణారావు శత జయంతి పురస్కార ప్రదాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ పంట కుంటల తవ్వకం ద్వారా వర్షపు నీటిని వడిసిపట్టి పుడమి తల్లి గర్భంలోకి చేరినప్పుడే భూగర్భ జలాలు రెండేళ్లలో తీపినీరుగా మారతాయని తెలిపారు. ఇది దివిసీమ ప్రజల సామాజిక బాధ్యత నినాదం కావాలని పిలుపునిచ్చారు. కృష్ణానది సంరక్షణ, గ్రామస్థాయిలో నీటి పరిరక్షణ చర్యలు, భవిష్యత్తు తరాల కోసం నదులను కాపాడుటలో ప్రజల పాత్ర అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్ర మట్టాలు పెరిగి తీర గ్రామాల్లో సాగు విస్తరణ తగ్గటం, నదీ గమనంలో మార్పులతో దివి గ్రామాలు కోతకు గురికావడం, ప్రతి ఏటా దివిసీమలో మొదట వర్షాభావం, తరువాత అధిక వర్షాలు, తదుపరి తుఫానులతో ప్రతి ఏటా ఎదురవుతున్న సమస్యలు వాటి పరిష్కార చర్యలపై చర్చించారు. కొంతకాలంగా ఇసుక, బుసుక తవ్వకాల రూపంలో మానవులు సృష్టించిన సమస్యలతో ఈ ప్రాంత ఎకో సిస్టం దెబ్బతింటుందన్నారు. పరిమితికి మించి శాండ్ మైనింగ్ చేయకుండా అదుపు చేసినప్పుడే భూగర్భ జలాల్లోకి ఉప్పునీరు చొచ్చుకు రాకుండా ఆపడం సాధ్యమవుతుందన్నారు. దివిసీమ ప్రాంతంలో వర్షపు నీటిని ఇంకుడు గుంతలు, రీఛార్జ్ బోర్ వేల్స్, పామ్ పాండ్స్ ద్వారా భూగర్భంలోకి క్రమం తప్పకుండా రెండు సంవత్సరాల పాటు పంపినప్పుడే ఇక్కడ భూగర్భ జలాలు తీపినీటిగా మారే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు సామూహికంగా డి సెంట్రలైజ్డ్ వాటర్ మేనేజ్మెంట్ నినాదంతో వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి చేర్చాలని రాజ్ నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ రాజేంద్ర సింగ్‌కు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్‌రామ్ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జల బి రాదరి జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ, జల సంరక్షణ ఉద్యమ నాయకులు అనుమాలు గాంధీ పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి

- వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-విజయవాడ : మొంథా తుపాను నేపథ్యంలో విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందని... జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయం, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో విపత్తును ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విజయవాడ అర్బన్ ప్రాంతంలో కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి.. ముప్పు ఉన్న ఆవాసాల్లోని వారిని పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. గర్భిణీలతోపాటు తక్షణ వైద్య సాయం అవసరమైన వారిని గుర్తించి సమీప ఆసుపత్రులకు తరలించి సేవలందిస్తున్నట్లు తెలిపారు. వసరమైన మందులతో పాటు 108, 104 ద్వారా సమర్థవంతంగా సేవలందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అనంతరం విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్ రాకేష్ ఈఎం హైస్కూల్‌లోని పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ జి.లక్ష్మీశ, వీఎంసి కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. అక్కడున్న వారితో మాట్లాడి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

నిర్లక్ష్యం వద్దు : ఆర్‌డిఓ

జాశక్తి-విజయవాడ : విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య మంగళవారం చిట్టినగర్, గుణదలతోపాటు మొగల్రాజపురంలో కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యం చేయకుండా పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. విజయవాడ నగరంలో ప్రమాదకరంగా ఉన్న ఆర్‌టీసీ కార్యాలయం గోడ అంచున నివసిస్తున్న 13 కుటుంబాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వీఎంసీ, ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న ఆ గోడను తొలగించారు. మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, ఆర్ఆర్ పేట పునరావాస కేంద్రం, మాచవరంలో దుర్గలంగా (వల్లరబుల్) భవనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. బుడమేరు కాలువ ప్రవాహాన్ని పరిశీలించారు.

అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ఎవరికీ జిల్లాలో ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రజా భద్రత, క్షేమమే లక్ష్యంగా తుపాను ప్రతిస్పందన చర్యలు తీసుకున్నామని.. విజయవాడ అర్బన్, గ్రామీణ ప్రాంతాలతోపాటు నందిగామ, తిరువూరు డివిజన్లలోనూ అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని విద్యాధరపురం జీఎన్ఆర్ స్కూల్‌లోని పునరావాస కేంద్రాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అప్పటికే ఈ కేంద్రంలో 23 మంది ఉండగా.. వారితో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అల్పాహారంతో పాటు భోజనం, తాగునీరు, వైద్య సేవలు.. ఇలా ప్రతి విషయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. పారిశుధ్యంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బ్యారేజీకి కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. బ్యారేజీ ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలోకి వరద నీరు చేరుతుంది. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో 64,960 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 82,678 క్యూసెక్కులు కొనసాగుతుందని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీ 70 గేట్లలో ఒక గేటు సాంకేతిక లోపం కారణంగా మూసివేసినట్లు తెలిపారు. ఇక 69 గేట్లలో 55 గేట్లు 2 అడుగులు, 14 గేట్లు అడుగుమేర పైకి ఎత్తి నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజీ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 12 అడుగులు కాగా, ప్రస్తుతం 11 అడుగులుగా ఉంది. పులిచింతల నుంచి 59,100, పాలేరు ద్వారా 979, మున్నేరు నుంచి 4,881 క్యూసెక్కుల నీరు చేరుతుంది.

కొండ ప్రాంతాల్లో సిపి పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలిపారు. మంగళవారం టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న కొండ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా ఉండేందుకు సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని, ఎక్కడైనా వాగులు వంకలు పొంగినా వెంటనే డ్రోన్ కెమెరాల ద్వారా ఆ ప్రదేశాలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్య తీవ్రతను గమనిస్తూ అధికారులకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొండ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పర్యటనలో పశ్చిమ ఏసిపి దుర్గారావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

గురు శిష్య ఆత్మీయ సంగీత సమ్మేళనం

విజయవాడ : ముప్పయ్యేడు సంవత్సరాలుగా నెల నెలా శ్రోతల వీనులకు విందు చేస్తూ సాగుతున్న నిరంతర సంగీత ప్రవంతి "స్వరఝరి" ఆధ్వర్యంలో 'గురు శిష్య ఆత్మీయ సంగీత సమ్మేళనం' అద్భుత గాత్ర కచేరీ కార్యక్రమం గాంధీనగర్ వీహెచ్ గ్రంథాలయంలో జరుగుతోంది. సంగీత ప్రపంచంలో విజయవాడ నగరంలో ప్రముఖులుగా పేరొందిన 'కళారత్న' మోదుమూడి సుధాకర్ జన్మదిన (29వ తేదీ) సందర్భంగా మూడు రోజుల కార్యక్రమం తలపెట్టారు. అన్నమాచార్య, సామవేదం షణ్ముఖ శర్మ, మోదుమూడి సుధాకర్ ప్రభృతుల సంకీర్తనలను వీణావాదిని, కేదారం, ధర్మవతి తదితర రాగాల్లో సుధాకర్ శిష్యులు అద్భుతంగా గానం చేశారు. తొలిగా 13 సంవత్సరాల ఏడో తరగతి విద్యార్థి చిరంజీవి వై.ఎస్.వి.కె.సంతోష్ తమన్ ఆలపించిన కీర్తనలకు ప్రేక్షకులు జేజేలు పలికారు. ఇంకా కొత్తూరు శ్రీరంజని, ఎస్.సాత్విక, బి.వి.విద్యాసాగర్, బొర్రా నీలకంఠశాస్త్రి, వడ్డమన్నాటి మహేష్ కుమార్, టి.రుక్మిణి, శివలెంక విశ్వనాథ్, ఆర్.రాజరాజేశ్వరి ఆర్.హెచ్.పి.వరలక్ష్మి, వలివేటి నీరజ, ఎ.ఎన్.పి.రమాదేవి, బి.వి.ఎస్. శ్రీకృష్ణ, లంక తేజస్వి, యు.వి మోహనవంశీ, సి.వి.పి.శాస్త్రి వినసొంపు.. మధుర గాత్రంతో కార్యక్రమాన్ని రక్తిగట్టించారు. గురువు గారి పేరు నిలబెట్టారని ఈ రంగంలోని పలువురు ప్రస్తుతించారు. వీరికి బి.వి.ఎస్.ఎస్.కృష్ణ, వేంకట వాయునందన్, అభిజిత్ నరసింహన్ (వయోలిన్), విమలేష్, కె.జగన్మోహినీ, కుందుర్తి అరవింద్, ఆర్.సుధాకర్, కార్తికేయ ఆదినారాయణ శర్మ (మదంగం) ఉత్తేజపూరిత సహకారం అందించారు. వర్షాన్ని సైతం లెక్కచేయక ప్రేక్షకులు గణనీయంగా పాల్గొనడం విశేషం.

సునీత ఈవెంట్స్ సంగీత విభావరి



విజయవాడ : సునీత ఈవెంట్స్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో పసుపులేటి సునీత నేతృత్వంలో సినీ సంగీత విభావరి జరిగింది. ఎ.జయప్రభు, బాల పద్మీరాజు, మాధవి, సుమలత, కొండేటి దుర్గ నాగమణి, కె.రాజ్యం, దుర్గానాయుడమ్మ, జి.మంగరాజు, ఎం.వెంకటేష్, కారుమంచి రాజు, జయంతి చక్రవర్తి తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన పాటలు ప్రేక్షకుల హర్షధ్వానాలందుకున్నాయి. సూర్య (ట్రాక్స్) చక్కగా నప్పింది. కార్యక్రమాన్ని శివ పర్యవేక్షించారు.

41 పునరావాస కేంద్రాల ఏర్పాటు : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం కల్పించడానికి విజయవాడ నగరపాలక సంస్థ 41 కేంద్రాలను ఏర్పాటు చేసిందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. తుపాను కారణంగా ఇబ్బందిపడుతున్న ఆయా ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలను ఉపయోగించుకొని, సురక్షితంగా, క్షేమంగా ఉండాలని కోరారు. ఈ మేరకు నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. నగరంలోని సర్కిల్-1 పరిధిలో... జీఎన్ఆర్ ఎలిమెంటరీ స్కూల్ (45డివిజన్), మహంతిపురంలోని ఎస్ఎంసిఎంసి ఎలిమెంటరీ స్కూల్, ఎస్‌కెఎస్ఆర్ఎంసి పరుశురామయ్య వీధి (50వ డివిజన్), గాంధీజి మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (37వ డివిజన్), వీఎంసి కళ్యాణ మండపం (43వ డివిజన్), రాకేష్ హైస్కూల్ (46 డివిజన్), మోటూరు హనుమంతరావు స్కూల్, అన్నపూర్ణ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ (55వ డివిజన్), కేదారేశ్వరపేటలోని వివేల్ దత్తు స్కూల్, వీఎంసి మ్యాంగోమార్కెట్ కల్యాణ మండపం (56వ డివిజన్), తెల్లప్రోలు రాజా మునిసిపల్ హైస్కూల్ (51వ డివిజన్), జక్కంపూడి కాలనీ-1 కమ్యూనిటీ హాల్ హైస్కూల్ (జక్కంపూడి) పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. సర్కిల్-2 పరిధిలోని కేర్ అండ్ షేర్ హైస్కూల్ (57 డివిజన్), దుర్గాపురంలోని ఎస్‌టివిఆర్ స్కూల్ (28వ డివిజన్), సత్యనారాయణ పురంలోని ఎకెటిపిఎం స్కూల్ , జీఎస్ఆర్ మునిసిపల్ ఇంగ్లీషుమీడియం స్కూల్ (30వ డివిజన్), సికెరెడ్డి రోడ్డు కమ్యూనిటీ హాల్ (32వ డివిజన్), గుజ్జల సరళాదేవి కమ్యూనిటీ హాల్ (58వ డివిజన్), బూదల ఆదెమ్మ కమ్యూనిటీ హాల్,అజిత్ సింగ్‌నగర్‌లోని ఎంకెబేగ్ స్కూల్ (59వ డివిజన్), వాంబేకాలనీలోని డి బ్లాక్ కమ్యూనిటీ హాల్, జెడిఎంఎంసి స్కూల్ , (60వ డివిజన్), ఎస్‌పిఎస్ హైస్కూల్ (62వ డివిజన్), కావ్య కమ్యూనిటీ హాల్ (62వ డివిజన్), ఆర్‌జిఎంసి ఎలిమెంటరీ స్కూల్ , రాధానగర్ కమ్యూనిటీ హాల్ (63వ డివిజన్), ప్రజాశక్తి నగర్ కళ్యాణమండపం , లగడపాటి కళ్యాణమండపం (64వ డివిజన్)లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా సర్కిల్-3 పరిధిలో పటమటలంక కెఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్, వీఎంసి బాలికల హైస్కూల్ (15వ డివిజన్), పటమట జెడిఇటి స్కూల్ (16వ డివిజన్), సిద్ధం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాల్ (17వ డివిజన్), రాణిగారితోటలోని రామలయ సమీపంలోని న్యూ కమ్యూనిటీ హాల్ (18వ డివిజన్), కృష్ణలంక పెద్దివారి వీధిలోని వీఎంఆర్ స్కూల్ (20వ డివిజన్), కృష్ణలంక ఎపిఎస్ఆర్ఎం స్కూల్ అండ్ కళాశాల (21వ డివిజన్), అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ (2వ డివిజన్), అరుల్ నగర్ కమ్యూనిటీ హాల్ (5వ డివిజన్), చలసాని వెంకటరత్నం స్కూల్ (6వ డివిజన్), బోయపాటి శివరామకృష్ణ స్కూల్ (8వ డివిజన్), బైపాస్ రోడ్డులోని భాష్యం ఇంగ్లీషుమీడియం స్కూల్ (45వ డివిజన్ -సర్కిల్ 1), మైనంపల్లి పోలీసు స్కూల్ (39వ డివిజన్-సర్కిల్- 1)లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సినీ సంగీత విభావరి

విజయవాడ : జెఎన్ఎస్ సరాగాలు సాంస్కృతిక సేవా సంస్థ- టీమ్ లీడర్ ఝాన్సీ ఆధ్వర్యంలో తెలుగు సినిమా 94 సంవత్సరాల సందర్భంగా ఆరో రోజు సినీ సంగీత విభావరి కౌతా పూర్ణానందం కళా వేదికపై మంగళవారం రాత్రి జరిగింది. ఔత్సాహిక గాయనీ గాయకులు శ్యాంప్రసాద్, రమణ, చలపతి, వెంకటేష్, మాధవి, సుకన్య వివిధ చిత్రాల్లోని పాటలు మధురంగా ఆలపించారు. షేక్ బాజీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అతిథులుగా పరుచూరి విజయలక్ష్మి, దేవిడ్ రాజు, చిట్టిబాబు, కారుమంచి రాజు, దామోదర గణపతి, పాల్గొన్నారు.

"పల్లవించవా నా గొంతులో"

టిల్లూ'స్ (లక్ష్మణ్ నాయక్), ఇందిర ఈవెంట్స్ (సీతాదేవి- విశ్వనాథ్) ఆధ్వర్యంలో "పల్లవించవా నా గొంతులో" తెలుగు సినీ సంగీత కచేరీ ఆహ్లాదంగా సాగింది. జీఎస్ మెలోడీ (ట్రాక్), డీజే రాము (సౌండ్) నేపథ్య సహకారంతో ఔత్సాహిక గాయనీ గాయకులు మల్లేశ్వరరావు, రాజ్ కిషోర్, రాజా, వేణుగోపిందం, రాయరాజు, శ్రేయ, మహేశ్వరి, కృష్ణకుమారి తదితర గాయకులు ఆయా సినిమాల్లోని హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకులను అలరించారు. శర్మ, శౌరి, రాంబాబు, పసుపులేటి శ్రీనివాస్, రాయపాటి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఆశయ్య తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.